# ఆయతనమ్

ప్రొఫెసర్ శంకరనారాయణ ఉస్మానియా యూనివర్సిటీ గణితశాస్త్ర విభాగంలో ఆచార్యులు. స్వయం ప్రతిభతో అంచెలుఅంచెలుగా ఆచార్య పదవి పొందారు. ఇండో అమెరికన్ ఎడ్యుకేషనల్ కల్చరల్ ఎక్స్చేంజి కార్యక్రమంలో అమెరికాలో పర్యటించే అవకాశం వచ్చింది. ఎన్నో పర్యాయాలు అవకాశం వచ్చినా చివరి నిముషంలో ఏదో ఒక కారణంతో ఆగిపోయేది. అక్కడ అమెరికా ఎయిర్‌పోర్ట్‌లో దిగే వరకు నమ్మకం కుదరలేదు. చిరకాల కోర్కె తీరడం ఎంతో ఆనందాన్నిచ్చిన క్షణంలో తన భార్య కూడా తోడుగా వుంటే బాగుండేదనిపించింది. ఆమె అనారోగ్యం వలన రావటం కుదరలేదు.

ఎయిర్‌పోర్టుకు రిసీవ్ చేసుకోవడానికి సహోద్యోగి కుమారుడు డాక్టర్ రవికిరణ్ వచ్చారు. ఆయన సెయింట్ లూకాస్ హాస్పిటల్ వైద్యనిపుణుడు. ప్రపంచ ప్రసిద్ధమైన రైస్ యూనివర్సిటీలో విజ్ఞాన వినిమయ కార్యక్రమం ప్రొఫెసర్ విలియం ఫ్రాలే ఆధ్వర్యంలో ఏర్పాటయింది. డాక్టర్ రవికిరణ్‌గారి యిల్లు రైస్ యూనివర్సిటీ సమీపంలోనే. జార్జ్ హెర్మన్ పార్కుకు కొంచెం దూరంలో వుంది. ప్రొఫెసర్ శంకరనారాయణ తాత్కాలిక బస వారి యింట్లోనే.

యింటి చుట్టూ పెద్దపెద్ద చెట్లు. శిశిర ఋతు ఛాయలు రంగులు మార్చుకొనే ఆకుల సంరంభంలో కనబడుతున్నాయి. పెద్ద చెట్లను చుట్టిన హిమావృత సుందర దృశ్యం మనోహరంగా వుంది.

యింట్లోకి ప్రవేశించగానే అందరూ సాదరంగా ఆహ్వానిస్తూ తమని తాము పరిచయం చేసుకున్నారు. ఉదయాన్నే తన పని పూర్తి చేసుకొని శంకరనారాయణ తన ప్రోగ్రామ్ పేపర్లు చూసుకుంటున్నాడు. పూజగదిలోంచి చక్కటి మంత్రోచ్చారణ వినబడుతోంది. శంకర నారాయణ లేచి వెళ్ళి పూజగది చూసివచ్చాడు. చక్కటి అలంకరణతో ఆకర్షణీయంగా వుంది. డాక్టర్ రవికిరణ్ దినచర్య ఉదయాత్పూర్వమే సంధ్యావందనం, నమక, చమక పారాయణ, స్ఫుటంగా మంత్రోచ్చారణ ఆశ్చర్యం కలిగించింది శంకరనారాయణకు.

** ** **

తన చిన్నప్పటి వైదికాచారాల గతం మెదిలింది. కుటుంబంలో ప్రతివారు, వేదము, శ్రౌతము- స్మార్తము- జ్యోతిశ్శాస్త్రము మంత్రశాస్త్రము క్షుణ్ణంగా నేర్చుకొని యజ్ఞయాగాదులు జరిపించేందుకు అర్హులైవుండేవారు. కొందరు శ్రీవిద్యోపాసకులు, పాదుకాంత దీక్షాపరులై వుండేవారు.

గురుకుల వాసాలలో చదువులు, గృహస్థుల ఇళ్ళలో వారాల భోజనము, నమ్రతతో


## డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి


కథ

కూడిన విద్యాభ్యాసం వుండేది. కొన్ని గురుకులాలలో మాధుకర వృత్తి వుండేది. వైదిక విద్యల ప్రావీణ్యం శంకరనారాయణ గారింట్లో తరతరాలుగా వస్తున్నది. శంకరనారాయణ తండ్రిగారికి ఎనిమిది ఎకరాల సేద్యపు భూమి వుండేది. కొంత పురి కట్టించి ధాన్యం నిలువు చేసేవారు. ఆచారవ్యవహారాలు, ఆహార నియమాలు సంప్రదాయంగా వుండేవి. స్వధర్మ నిష్ఠ, స్వధర్మ ప్రబోధ నిత్యనైమిత్తికాం. పంచాంగ గణికంలో ప్రసిద్ధులు కుటుంబంలో వుండేవారు.

చిన్నప్పటి నుంచి తన ప్రవృత్తికి విరుద్ధంగా పెద్దల వత్తిడి వుండటంతో శంకరనారాయణలో ప్రతిఘటన మొదలయి సంప్రదాయ విరుద్ధంగా ఆలోచిస్తూ ప్రవర్తించేవాడు. దీనికితోడు పట్టణం నుంచి తరచు వచ్చే మేనమామ ప్రభోదనలు మార్పులకు నాంది పలికాయి. సంహిత బ్రాహ్మణాలు, ఉపనిషత్తులు, మనల్ని శతాబ్దాల వెనక్కు నెట్టి వేస్తున్నాయనే వాదన శంకరనారాయణ మనస్సులో బలీయంగా నాటుకొంది. మేనమామ కొన్నికొన్ని సంఘటనల్ని ఉదహరించి ఆకర్షణీయంగా చెప్పేవాడు.

మేనమామ కోర్టు వ్యవహారాల్లో అందెవేసిన చేయి పెద్దపెద్ద దొరల పరిచయంతో వారి ఆచార వ్యవహారాల ప్రభావం ఆయనపై వుండేది. ఇంటిలో తన మేనమామ తండ్రిగారి మధ్య జరిగిన సంభాషణలు వాదోపవాదాలు సంప్రదాయ చదువులకు భిన్నంగా వుండేందుకు దోహదం చేశాయి. అమ్మ మద్దతు తోడయి మిడిల్





స్కూల్లో ఇంగ్లీషు చదువుకునేందుకు వీలయింది. సంప్రదాయ బంధాల్ని తప్పించుకున్నందుకు, చిన్నతనంలోనే భావస్వేచ్ఛ పొందటం గొప్ప గర్వంగా వుండేది.

పట్టణ నాగరికత చాలామంది విద్యార్థులకై కొత్తకొత్త సంప్రదాయికత ప్రభావాల్ని చూపాయి. కొత్త వెలుగులలో కొత్త బాటలలో జీవన దృక్పథం మారింది. ఉద్యోగ అవకాశాల మోజు స్వధర్మ నిష్ఠలను కూడా తమ తమ పిల్లల్ని ఇంగ్లీషు చదువులలో ప్రవేశపెట్టేట్లు చేసింది.

శతాబ్దాల మహమ్మదీయ పరిపాలన తేలేని మార్పులు నూరు, నూట యాభై సంవత్సరాల ఇంగ్లీషు పరిపాలన గణనీయమైన మార్పుల్ని తెచ్చిపెట్టింది.

శంకరనారాయణ మేనమామ ప్రాబల్యం క్రమంగా పెరిగింది. ఆయన చొరవతో ఇంగ్లీషు చదువుల వొరవడి వేగంగా పుంజుకొంది. పట్టణంలో ఒక కుటుంబం పల్లెటూరిలో ఒక కుటుంబం వెరసి రెండు కుటుంబాల ఆర్థిక భారం కనిపించకుండానే సమిష్టి కుటుంబంపై పడింది. ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా వుంటాయనే ఊహ ఆర్థిక భారాన్ని లెక్కచెయ్యలేదు.

కాలేజీ, యూనివర్సిటీలలో చదువులు పూర్తిచేసుకొని పట్టణంలో స్థిరపడటంతో గ్రామంలోని సేద్యభూములు చేతులు మారాయి. ఆర్థికలేమి కుటుంబాన్ని చుట్టుముట్టింది. తన ఉద్యోగ బాధ్యతలు, పిల్లల చదువులతో తీరుబాటులేని జీవితం. ఆర్థికంగా కుదుటబడి నవీన నాగరికతతో తను అనుకున్న రీతిలో జీవితంలో ఎదిగి ఎదిగి ఇప్పుడు అమెరికాలో పరిశోధనలకై రావటం జరిగింది.

** ** **

"రవి ఇక్కడ ఇంతగా పూజాదికాలు చేస్తున్నావ్?"

రవికిరణ్ పూజ పూర్తి చేసుకొని వచ్చాక బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ అడిగాడు శంకరనారాయణ.

"అనువంశిక గుణాలు ఒక పట్టాన వదలవు కదండీ!!" నవ్వుతూ తేలికగా సమాధానం చెప్పాడు రవి.

"మానవీయ స్పర్శతో కూడిన ఆచారాల్ని ఆరోగ్యకరమైన సంప్రదాయాన్ని ఆచరించడం కాలాతీతం కాదు గదాండీ!" రవి చాలా సౌమ్యంగా అన్నాడు.

**ఒక గృహస్థు యింటికి వెళ్ళి గడప ముందు నిల్చొని "యజ్ఞేశ్వరాయనమః" అని పల కరించడంతోనే 70 సంవత్సరాల పెద్దావిడ వచ్చి నా పాదాలపై పూలు వుంచి నమస్కరించి ధాన్యదానం చేసింది. ఈ సంఘటన నన్ను చలింపచేసి, ఆలోచింపచేసింది. అంతటి పవిత్రత ఆపాదించిన సంప్రదాయ పునాదులు నా మనో సంకల్పాన్ని దృఢతరం చేశాయి.**

సంభాషణ కొంచెం సీరియస్‌గా మారింది.

"ఆర్థికమైన మద్దతులేకుండానే సంస్కృతి సంప్రదాయాలు నిలుస్తాయా?" కళ్ళు ఎగరేసి వింతగా అడిగాడు శంకరనారాయణ.

కుటుంబాలు ఛిన్నాభిన్నమైనవి ఆర్థిక మద్దతు లేకపోవడంవల్లనే. అట్లా అని అదే ధ్యాసలో ఆర్థిక వనరుల సమీకరణే జరుగుతుంటే నిశ్చయంగా మనది కాని సంస్కృతిని పొందటం జరుగుతుంది. అదే యిప్పుడు జరుగుతున్నది. జరిగినది అదే. స్వావలంబనతో కూడిన మెలకువ అవసరం. అసలు సంప్రదాయానికి ఆర్థిక మద్దతు అవసరం లేదు. ఆచారాలు మాత్రమే అవసరం.

రవి సమాధానం తృప్తి కలిగించలేదు.

"ప్రపంచీకరణ మార్పు మంచిగా అనిపించడంలేదా?" ఆసక్తిగా అడిగాడు శంకరనారాయణ.

"ప్రపంచీకరణ సాంకేతిక ప్రవృత్తికి ఆధారం కమ్యూనికేషన్, రవాణా రంగాలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. మనుషుల ఆలోచనా పరిధిని పెంచాయి. ఆలోచనా ధోరణిని మార్చాయి"

"మరి గొప్ప మార్పు కాదా?"

"అయితే జరిగిందేమిటి? వరుసగా వచ్చిన సాంకేతిక విప్లవ ఫలితాలు మేలుతో పాటు కీడు చేసాయి. పారిశ్రామీకరణ విప్లవం ప్రకృతి సంపద మీద దారుణమైన దాడి పెంచింది. పారిశ్రామీకరణ కాలుష్యాన్నీ, ఆరోగ్య సమస్యల్నీ తెచ్చాయి."

"సమాజ పరిణామంలో ఇటువంటివి తప్పవు భరించాలి మరి"

"వస్తు వ్యామోహం, కృత్రిమ ఉపకరణాలతో మన సాంస్కృతిక సంపద నిర్వీర్యమౌతోంది."

ఫలహారం పూర్తి చేసుకొని టైమ్ చూసుకున్నారు. ఇంకా గంటన్నర వ్యవధి ఉందనుకొని. "అయితే ఆధునికత నిన్నేమీ మార్చలేదు ఆశ్చర్యం" రవి భుజాన్ని తట్టాడు శంకరనారాయణ.

"నా చిన్నప్పటి సంగతి మీకు చెప్తాను. నేను మెడిసన్ కోర్సు చేసే రోజుల్లో శలవలకు మా వూరు వెళ్ళాను. మా వూరు ధర్మపురి. కరీంనగర్ జిల్లాలో గోదావరీ తీరస్థ యోగ నరసింహ క్షేత్రం. శలవలకు వెళ్ళినపుడు పెద్దవారు యింటిలో ఎవరూ లేనందున యాయవారానికి వెళ్ళటం తప్పనిసరి. యాయవారమంటే గృహస్థుల యింటిలో ధాన్యాన్ని దానంగా స్వీకరించే విధానం. యాయవార ఆచారం మా యింట వుంది. యాయవారం ద్వారా వచ్చిన ధాన్యం, వస్తు సముదాయంతోనే అతిథి, అభ్యాగతులకు ఆహార వినిమయం మా యింట ఆచారం.

ఒక గృహస్థు యింటికి వెళ్ళి గడప ముందు నిల్చొని "యజ్ఞేశ్వరాయనమః" అని పలకరించడంతోనే 70 సంవత్సరాల పెద్దావిడ వచ్చి నా పాదాలపై పూలు వుంచి నమస్కరించి ధాన్యదానం చేసింది. ఈ సంఘటన నన్ను చలింపచేసి, ఆలోచింపచేసింది. అంతటి

పవిత్రత ఆపాదించిన సంప్రదాయ పునాదులు నా మనో సంకల్పాన్ని దృఢతరం చేశాయి.

"అంతే అదే గొప్పగా భావించాలా? జీవితానికి అదే పరమావధా? మూఢభక్తి కావచ్చుగదా?"

'కాదు, సంస్కార ఔన్నత్యం, వ్యక్తికి కాక గుణ ధర్మానికి పూజ. మనల్ని మనం విమర్శించుకుంటూ, సంప్రదాయ పద్ధతుల్ని అర్థం చేసుకొనే ప్రయత్నం చేయకుండానే ఏవో ప్రభావాలతో, ప్రలోభాలతో ధ్వంసం చేసుకుంటున్నాం. చైనీయులు వారివారి సంప్రదాయ విలువల్ని కాపాడుకుంటూ ఆధునికతతో ముందుకు సాగుతున్నారు.



టైమ్ చూసుకొని లేచి బయల్దేరారు. రైస్ యూనివర్సిటీ కాన్ఫరెన్స్ హాలు వద్ద దించి వెళ్ళాడు.

ప్రొఫెసర్ ప్రాలే సాదరంగా ఆహ్వానించి తీసుకువెళ్ళాడు. తాము చేయబోయే ప్రాజెక్ట్ స్వరూప స్వభావాల్ని వివరించాడు. వేదాల్లో గణిత విజ్ఞానం 'వేదిక్ మాథమెటిక్స్' మీద పరిశోధన అంశంగా నిర్ణయించినట్లు ప్రకటించారు.

"ప్రపంచానికి '0' సున్న విలువని తెలియజేసింది భారతీయులే. భారతీయ తాత్వికతను ఆ దేశాన్ని పాలించిన విదేశీ ప్రభుత్వాలు పథకం ప్రకారం ధ్వంసం చేశాయి. వక్రీకరించి అవహేళన చేశాయి. ఎన్నో పరిశోధనల ఫలితంగా వేదాలలోని విషయాలు ఇప్పటికీ ఆశ్చర్యం కొలిపి విజ్ఞానాత్మకంగా వున్నాయి అంకశ్రేఢి (ARTHIMATIC PROGRESSION) గుణశ్రేఢి (GEOMETRICAL PROGRESSION)ల వ్యాపకత రహస్యాలు పరిశోధించేందుకు గణితంతో ఆగమ పరిచయం వున్న ప్రొఫెసర్ శంకరనారాయణగారితో లభించింది. "ప్రొఫెసర్ ప్రాలే సభికులకు ప్రొఫెసర్ శంకరనారాయణను పరిచయం చేశారు. శంకరనారాయణ అభివాదం చేసి కూర్చున్నారు.

"ఉజ్జయిని పండితుడు కణకుడు హిందూ గణాంక వివరాలను ఏడవ శతాబ్దంలో అరేబియాకు చేరవేసిన చారిత్రక విషయాల్ని, ప్రపంచానికి 'జీరో' ప్రాధాన్యత భారతీయులు తెలియజేయడంపై ప్రొఫెసర్ హాల్‌స్టెట్ ఉపన్యాస భాగాల్ని ఉటంకిస్తూ, వేద వాఙ్మయ అధ్యయనం శాస్త్రజ్ఞుల ముందు వుందని ప్రొఫెసర్ శంకరనారాయణ ఆధ్వర్యం వహిస్తారని" ప్రకటించారు ప్రొఫెసర్ ప్రాల్.

"వైదిక విద్యల కుటుంబంనుంచి వచ్చాను. ప్రాచీన సంస్కృతి ప్రభావాల నుంచి, ఆధునిక విద్యతో అనుబంధం ఏర్పడింది. అమెరికా వచ్చి తిరిగి 'ప్రిమిటివ్‌స్టేట్' వెళ్ళే పరిస్థితి వచ్చింది. అంతా దైవసంకల్పం" క్లుప్తంగా ముగించాడు శంకరనారాయణ.

శుభాకాంక్షలతో, కరతాళధ్వనులతో సమావేశం ముగిసింది.

ప్రొఫెసర్ ప్రాలే, శంకరనారాయణను తన ఛేంబరులోకి తీసుకువెళ్ళాడు.

'అంత ప్రామాణికమైన అంశాలు వేదాల్లో వున్నాయని ఎందుకు అనుకుంటున్నారు?" నేరుగా ప్రశ్నించాడు శంకరనారాయణ.

"1952లో నాగపూర్ యూనివర్సిటీలో కాన్వొకేషను హాలులో గణిత శాస్త్రజ్ఞ పరిషత్ సభలు జరిగాయి. ఆనాడు జగద్గురు శంకరాచార్య వారు వేదాల్లో గణిత విజ్ఞానం గురించిన ఉపన్యాసం అందర్నీ సంభ్రమాశ్చర్యంలో ముంచేసాయి. డాక్టరేట్ చేస్తూ పాల్గొన్నాను. ఆయన ఉపన్యాసం అనేక విశ్వవిద్యాలయాలోల్ల గొప్ప చర్చనీయాంశమైంది. అప్పటి నుంచి నాకు ఆసక్తి మొదలయింది. ఉస్మానియా యూనివర్సిటీ ఎండోమెంట్స్ ఉపన్యాసాలకు వెళ్ళినప్పుడు ధర్మపురి గ్రామాన్ని దర్శించడం జరిగింది. నరసయ్య ఘనాపాఠి, నరహరి ఘనాపాఠి, కపిలేశ్వరపురంలో చయనులు, గంగాధర శర్మ, నరసింహ చయనులుగారితో చర్చించడం జరిగింది.

కాదినవ, టాదినవ, పాదిపంచ, యాద్యష్ట అంకెలకు, అక్షరాలకు సామరస్య రహస్యం వెల్లడిచేశారు. మళ్ళీ యివాళ్టికి మీవల్ల నా ఆశయం నెరవేరబోతోంది" భుజం తట్టారు ప్రాలే.

ఊహించనివిధంగా నిధులు సమకూర్చే ఈ ప్రాజెక్ట్ ఆధ్వర్యం వహించడం గొప్ప అవకాశం. చిన్నతనంలో వద్దు కూడదు అనుకొన్న విషయాలపై పరిశోధన చేయవలసి రావడం ఊహించలేనిది.

** ** **

వేద పండితుడు అనగానే మొదటగా చయనులు గుర్తుకు వస్తారు. శంకరనారాయణ పినతండ్రి కొడుకు. తనకంటే అయిదు సంవత్సరాలు పెద్దయినా చిన్నప్పుడు బాగా కలిసి వుండేవారు. పట్టణం చదువులకు వెళ్ళినా శలవల్లో కలుసుకొనేవారు. చయనులు తొమ్మిదవ ఏటనే అరణ్యకం పూర్తిచేసుకున్నాడు. ఎక్కడికి బయల్దేరినా వెళ్ళేప్పుడు, వచ్చేటప్పుడు, ఏదో ఒకటి వల్లె వేసుకుంటూ అధ్యయనం చేసుకొనేవాడు. చక్కటి స్వరం గురుకుల వాసంతోనే మహాపండితుడయి చయన యాగాన్ని నియతమైన స్వరం, ఉదాత్తానుదత్త స్వరితాలతో పద్దెనిమిదివేల ఋక్కుల అశ్వనాన్ని కదలకుండా కూచొని ఉచ్ఛైస్వరంతో గుక్కతిప్పుకోకుండా యాగాన్ని నిర్వహించి చయనులు అయి అందర్నీ ఆశ్చర్యపరిచారు.

గోదావరీ తీరస్థ గ్రామం ధర్మపురి. స్వయం సిద్ధ యోగ నరసింహుడు క్షేత్ర దైవం. రెండువందల బ్రాహ్మణ కుటుంబాలు వున్నాయి. అందరూ వేదశ్రోతాలు నేర్చిన వారే. నక్రదావృత్తిగా నిత్యం పారాయణ వుంటుంది.

గోదావరీ తీరస్థ గ్రామం ధర్మపురి. స్వయం సిద్ధ యోగ నరసింహుడు క్షేత్ర దైవం. రెండువందల బ్రాహ్మణ కుటుంబాలు వున్నాయి. అందరూ వేదశ్రోతాలు నేర్చిన వారే. నక్రదావృత్తిగా నిత్యం పారాయణ వుంటుంది. విద్యార్థులలో విద్యాపిపాస దీక్ష ఏకాగ్రత పరమార్థాలు సంతలు చెప్పుకుంటూ, ఋక్కులు వల్లె వేసుకుంటూ సాధన చేసే దృశ్యాలు వుండేవి. బయట ఊరి విద్యార్థులకు వారాల ఏర్పాటు. అతిథి అభ్యాగతులకు పణతులవారి సత్రంలో నిత్యాన్నదానం. ద్రవ్య కాంక్ష లేకుండా వేదాధ్యయనం జరగాలని వేదాధ్యయన పరులకు, విద్యార్థులకు 'పణతుల' కుటుంబీకులు యాయవారం ద్వారా ద్రవ్య, ధాన్య సామాగ్రులు సమీకరించేవారు. ఆర్థిక వత్తిడులు లేని విద్యావిధానం గురుకులాలలో వుండేది. పాశ్చాత్య భావ సమీకరణకు మానసిక పరివర్తన వచ్చేవిధంగా, భారతీయతను ఛిన్నాభిన్నం చేసే కుట్రలో భాగంగా సాహిత్య సాంప్రదాయాలపై అనేక రీతుల్లో అన్ని కోణాల నుంచి దాడులు జరిగాయి. వేద సాహిత్యం పట్ల అధ్యయనం కొంత కుంటుపడింది.

ధర్మపురి గ్రామంలో కొద్దిపాటి మార్పులే వచ్చాయి. కొన్ని ప్రభుత్వ భవనాలు వెలిశాయి. పాత గ్రామం వీధులు యథాతథం. గ్రామంలో శంకరనారాయణను ఎవరూ గుర్తించలేదు. తన చిన్నప్పటి వాతావరణానికి ఇప్పటికి మార్పు తెలుస్తోంది. 'కాలస్య గ్రహాణా గతిః' సర్దిపుచ్చుకున్నాడు శంకరనారాయణ.

చయనులుగారి యిల్లు గుర్తించడం కొంచెం కష్టమయింది. శంకరనారాయణ యింటి ఆవరణలోకి వెళ్ళేప్పటికి చయనులవారు అనుష్ఠానం పూర్తి చేసుకొని సూర్య నమస్కారం చేసుకుంటున్నారు. ప్రొఫెసరు శంకరనారాయణను చయనులవారు గుర్తించలేదు. లక్ష్మీనరసింహ శాస్త్రులవారి అబ్బాయినని ప్రవర చెప్పేసే గుర్తించారు. ఆనందంతో ఆలింగనం చేసుకొని–

"ఏమే పెదనాన్న కుమారులు శంకరనారాయణ వచ్చారు" అని సంతోషంతో కేకవేశారు.

విశాలమైన ప్రాంతం, పెద్ద బంగళా యిల్లు అగ్రహారీకుల ఆర్భాటం లేవు. అదే ప్రాంగణంలో చిన్న పాకలో వుంటున్నారు. ముని ఆశ్రమంలా వుందిగాని ఆర్థికలేమి స్పష్టంగా కనబడుతోంది. ధాన్యం పురికట్టిన ఆనవాళ్ళు గత వైభవ చిహ్నాలు లేవు.

చయనులు భార్య పార్వతమ్మ బయటకు వచ్చి పలకరించింది. ఆభరణ శోభలేని దేవతామూర్తిగా వుంది.

పరామర్శలు పూర్తి అయినాక పది సంవత్సరాల క్రితం ప్రొఫెసరు ఫ్రాలే చయనులుగారి మధ్య జరిగిన సంభాషణ వివరాలు ఆయనకు గుర్తుచేసి వచ్చిన కార్యక్రమం వివరాలు వివరిస్తూ.

"శ్రీచక్ర రచనలోని క్షేత్రగణిత (జియోమెట్రికల్ సీక్రెట్స్) రహస్య నిర్ధారణ, పంచీకృత సృష్టిలోని అంశాలను వేదాలలోని గణితశాస్త్ర విషయాలను సమగ్ర పథకంగా రూపొందించి ప్రపంచానికి ప్రకటించే అవకాశం వచ్చింది. మీ పూర్తి సహకారం అవసరం" అని రెండు చేతుల్ని పట్టుకున్నారు.

"వేదాల్ని అమ్ముకొని జీవించడం" చాలా నిర్లిప్తంగా అన్నారు చయనులు.

"అదేమిటి గొప్ప అవకాశం వస్తే అట్లా అంటారు" విస్తుపోతూ అన్నారు శంకరనారాయణ.

"నాచికేత అగ్నియనంలో 'నవిత్తేన తర్పణీయో మనుష్యః', 'ధనస్వామ్యంలేని ఆచారాలు మానవహితాలు' సూక్తంలో అన్నది యజ్వులకు ఆచరణీయంకాదా?"

ఏమో నాకు తెలీదు. మీద్వారా ఈ ప్రాజెక్ట్ పూర్తికావాలి. మీ యింట్లో అలక్ష్మి స్థితి మారి సంపన్నం కావాలి. అవుతుంది. నా చేతనయినంత ఆర్థిక సహాయం ఏర్పాటు చేయిస్తా. ఈ స్థితిలో మిమ్మల్ని చూడలేకపోతున్నాను."

ఇది కళ కాదు కదా! డబ్బులు ఆశించడానికి ధనంతో సాధ్యపడేవి ఆహారనిద్రలు. భౌతిక జగత్తుకు అవసరం బ్రహ్మత్వానికి, సచ్చిదానందానుభవానికి జన్మ సంస్కారమే గాని ధనం అవసరం వుందా?"

సమాధానం కొంచెం యిబ్బంది పెట్టింది శంకరనారాయణను.

"తెలిసినవారు మర్మం విడిచి విద్య చెప్పరు, అది మన దౌర్భాగ్యం" విసుగ్గా అన్నారు. తమాయించుకొని, చయనులుగారి దగ్గరగా జరిగి 'నా ఉద్దేశం ఆర్థిక సహాయంకాదు అన్నగారు జ్ఞానసంపద విశ్వవ్యాప్తం అవుతుందికదా? అని" ప్రాధేయంగా చెప్పారు.

యింటి ప్రాంగణంలో ఒక్కసారిగా జనం వస్తున్న సందడి అయింది. ఇద్దరూ లేచి నుంచున్నారు. దాదాపు యాభైమంది వేద పండితులు పనస చెప్పుకుంటూ వస్తున్న దృశ్యం. పండితులను చూసీ చూడటంతో చయనులు అందరికీ నమస్కరించి ఆహ్వానించారు.

శ్రావణ శుద్ధ ఏకాదశి. ప్రతి సంవత్సరం వేద పండితులకు శ్రావణి (వార్షికాలతో) సత్కరించి పండిత సభ జరపడం ఆనవాయితీ. అనేక సంవత్సరాలుగా చయనులవారు నిర్వహించేవారు. పరిస్థితుల మార్పుతో ఈ సంవత్సరం ఆగిపోయాయి. తెలియని పండితులు యధావిధిగా వచ్చేశారు. చయనుల దైన్య స్థితికి అందరూ నిర్విణ్ణులయారు. కొవ్వూరు, రాజమండ్రి, విజయవాడ వేదసభలకు పరీక్షాధి కా

యింటి ప్రాంగణంలో ఒక్కసారిగా జనం వస్తున్న సందడి అయింది. ఇద్దరూ లేచి నుంచున్నారు. దాదాపు యాభైమంది వేద పండితులు పనస చెప్పుకుంటూ వస్తున్న దృశ్యం. పండితులను చూసీ చూడటంతో చయనులు అందరికీ నమస్కరించి ఆహ్వానించారు.

రిగా చయనులవారు వెళ్ళేవారు.

గతంలో ఎంతో వైభవంగా సంపన్నమైన చయనులవారి భవంతిలో శ్రావణి పండిత సభలు ఆకర్షణీయంగా జరిగేవి. భవంతి అన్యాక్రాంతమైంది.

ఇప్పుడు దొడ్లో చిన్నపాక. బీదలు నివసించేపాక. పాక బయట కొన్ని దర్భాసనాలు. అవధానులు అందరినీ ఆహ్వానించారు కూర్చోమని. అందరిలో నైరాశ్యం చోటుచేసుకుంది.

"ద్రాక్షాయణీ వేదపండితులు విచ్చేశారు. దర్శనం చేసుకో" భార్యను పిలిచారు.

పాత పట్టుచీరతో వచ్చి చీర మడతవిప్పి నేలపై పరచి "దయచేయండి మహాత్ములారా" అని ఆహ్వానించింది.

ఆమె ఔదార్యపూరిత ఆహ్వానానికి అందరి కళ్ళూ చెమ్మగిల్లాయి. అన్యమనస్కంగా వార్షికాలు ఇక వుండవని వెనక్కి వెనక్కి కొందరు జరిగి వెళ్తున్నారు.

"ఆగండయ్యా!" పెద్ద అవధానులుగారు కేకవేశారు. అందరూ ఆగిపోయారు.

"చయనులవారు సనాతన ధర్మజ్ఞాని. వచ్చే జన్మలో దేవేంద్ర వైభవం పొందాలి. ఆశీర్వదించండి. నౌధసం అందుకోండి.

ఏకీకృత సప్తస్వర సంచయంతో వేదమంత్ర స్మరణ సామగాన పారాయణతో- ప్రకృతి వాతావరణం మారిపోయింది. వేదమూర్తులు ఆశీర్వదించి వర్షిత మేఘాల్లా వెళ్ళిపోయారు.

చయన దంపతులు వేదపండిత సమూహానికి ప్రణమిల్లుతూ వుండిపోయారు.

విస్మయం చెందిన శంకరనారాయణ అపురూప దివ్యానుభూతిని పొందాడు.

పరాయతం నేర్చుకొనే నిర్ణయం తీసుకొని నిత్యానుష్ఠానుపరులై ప్రాచీన సనాతన, ధార్మికులైన చయన దంపతులకు సాష్టాంగ నమస్కారం చేశాడు.

(శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి అంకితం)


## తెల్లమచ్చలు

అనేక సంవత్సరముల నిరంతర పరిశ్రమ, పరిశోధన తరువాత తెల్లమచ్చల చికిత్సలో విజయమును పొందియున్నాము. మా చికిత్స ఎంతో ప్రభావకరమైనది. త్వరితముగా పని చేయునది, అంటే చికిత్స ప్రారంభించిన వెంటనే మచ్చ యొక్క రంగు మారుటకు మరియు మచ్చలు ఏర్పడుటకు గల శరీర అంతర్గత వికారములు దూరము చేస్తూ మచ్చలను నివారిస్తూ, శాశ్వతముగా సహజ చర్మపు రంగులోనికి మారుస్తుంది. ఇప్పుడు ప్రచారము నిమిత్తము 'మొదట పరీక్షించి చూడండి' అను స్కీమును అనుసరించి 7 రోజుల మందు ఉచితముగా ఇవ్వబడుతున్నది. మొదట మందుల ప్రభావమును పరీక్షించి సంతృప్తులైన తరువాత చికిత్స తీసుకొనగలరు. నిరాశ పొందిన రోగులు, ఇతరుల వద్ద చికిత్స పొందుతున్న రోగులు కూడా ఈ అవకాశమును తప్పక ఉపయోగించుకోగలరు. రోగి యొక్క వయస్సు, మచ్చ గల స్థానము మరియు మచ్చలు ఎన్ని రోజుల నుండి ఉన్నది పూర్తిగా తెలియజేయండి.

## గుప్తరోగములకు ఉచిత మందు

ప్రాచీన ఆయుర్వేద గ్రంథ విజ్ఞానాన్ని మథించి గడిచిన అనేక సంవత్సరముల పరిశోధన తరువాత మాచే తయారుచేయబడిన పరీక్షితమైన మందుల ద్వారా గుప్తరోగముల చికిత్సలో పూర్తి విజయమును పొందియున్నాము. ఈ మందుల ద్వారా స్వప్నదోషము, మూత్రము ద్వారా వీర్యము పోవుట, స్పెరన్‌టోరియా, శీఘ్రస్ఖలనము, నపుంసకత్వము, అంగబలహీనతలు మొదలగునవి పూర్తిగా తగ్గిపోవును. శరీరములో నూతన ఉత్సాహమును అనుభవించగలరు. రతి సామర్థ్యము పెరుగును. పురుష మందులను పరీక్షించి నమ్మకమును పొందగలరని ప్రచారము నిమిత్తము 7 రోజుల మందును ఉచితముగా ఇస్తున్నాము. రోగులు ఫలితమును చూసి, సంతృప్తులైన తరువాత పూర్తి చికిత్స తీసుకొనగలరు. నిరాశ పొందిన రోగులు ఒక్కసారి మందు వాడి చూడండి. రోగి వయస్సు, సమస్యలు పూర్తిగా నిస్సంకోచముగా వ్రాయగలరు. పూర్తి చికిత్స ఒకేసారి తీసుకోవాలని అనుకునేవారు కూడా వ్రాయవచ్చును.

## తెల్లవెంట్రుకలు, వెంట్రుకలు రాలుటను అరికట్టు చికిత్స

ఏ సమయములోనైనా ఏ కారణము వల్లనైనా తల వెంట్రుకలు రాలుట, తెల్లబడుట జరిగినచో చింతించవద్దు. ప్రాచీన ఆయుర్వేద గ్రంథములలోని పరీక్షితమై నమూనాలు ఆధారముగా తయారుచేయబడిన మందుల ద్వారా తల వెంట్రుకలు రాలుట, తెల్లబడుట పూర్తిగా తగ్గిపోవును. క్రొత్త వెంట్రుకలు నల్లగా, దట్టముగా పెరుగును. మెదడును చల్లగా నుంచును. జ్ఞాపకశక్తిని వృద్ధి చేయును. వయస్సు, తెల్లవెంట్రుకలు లేదా వెంట్రుకలు రాలుట ఎంతకాలము నుంచి ఉన్నది, స్త్రీ లేదా పురుషులా వివరముగా తెలుపగలరు. చికిత్స కొరకు వ్రాయగలరు. ధర రూ. 160/- స్పెషల్ కోర్సు రూ. 260/-.

**SHYAM AYURVED BHAVAN (MV-2)**
**P.O KATRI SARAI (GAYA) 805 105 PH:06112-289311**